

అచ్చంపేట టౌన్: ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఉప్పునుంతలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

అచ్చంపేట టౌన్/ ఉప్పునుంతల/ బల్మూరు/ లింగాల, నవంబర్ 14: బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. పదేండ్ల పాలనలో అనేక పథకాల ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం చేరువయ్యిందని అన్నారు. మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. పట్టణంలోని 12, 2వ వార్డులో వార్డు కౌన్సిలర్‌తో పాటు కాలనీవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని, ప్రతి ఓటరుకు సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ఓటరుకు చూపిస్తూ వారికి అవగాహన కల్పించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఒత్తిడి పెంచి అచ్చంపేట పట్టణంలో 100 పడకల దవాఖానను తీసుకొచ్చారని వివరించారు. అభివృద్ధి చేసే పార్టీకి మనం బాసటగా నిలవాలని ఓటరుకు సూచించారు. అమూల్యమైన ఓటును బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజుకు ఓటు వేసి భారీ మెజార్టీతో విజయాన్ని అందించాలని సూచించా రు. కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ నిర్మలాబాలరాజు, ఖాజాబీ కుతుబుద్దీన్, లింగం, మహేశ్, కృష్ణ, రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటేయాలి**

ఉప్పునుంతల, నవంబర్14 : తొమ్మిదేండ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మంగళవారం ఉప్పునుంతల ఎస్సీ కాలనీ, వెల్టూర్‌లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, జంగయ్య, శ్రీను, పర్వతాలు, సుధాకర్, ఎల్లయ్యయాదవ్, చిన్న జంగయ్య, మల్లేశ్, వెంకటయ్యపాల్గొన్నారు.



బల్మూరు: రాంనాగర్‌కాలనీలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

**బల్మూరు మండలంలో..**

తెలంగాణలో పేదలకు అండ గులాబీ జెండా అని ఎంపీపీ అరుణ, రైతుసమితి అధ్యక్షుడు వెంకటయ్య, పీజేఆర్ అన్నారు. మంగళవారం బల్మూరు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో నాడు-నేడు జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నారాయణ, అంకులయ్య, అనితవెంకటేశ్వరరెడ్డి, ఆంజనేయులు, తిరుపతమ్మ, సర్పంచులు శ్రీరాంనాయక్, పద్మ ధారసింగ్, సహదేవు, శివశంకర్, రేవతి, కృష్ణయ్య, సుభద్రబాయి, నాగరాజు, జ్యోతి మనోహర్ తదితరులు ఉన్నారు.

**ప్రచారం ముమ్మరం..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగాల మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు దూసుకుపోతున్నారు. మండలంలోని అప్పాయిపల్లి, లింగాల, శ్రీరంగాపూర్, అంబట్‌పల్లి తదితర గ్రామాల్లో మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య, సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు రవిశంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచు కోనేటి తిరుపతయ్య, శంకర్‌నాయక్, ఎల్లేశ్, మల్లేశ్, మంగమ్మ ఉన్నారు.



లింగాల: అప్పాయిపల్లిలో మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య ప్రచారం

## నల్లమలలో ఫ్యాక్షన్ రాజకీయాలు



అమ్రాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

అమ్రాబాద్, నవంబర్ 14: అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఫ్యాక్షన్ రాజకీయాలు సృష్టిస్తున్నారని అమ్రాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంశీకృష్ణ, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై స్వయంగా తన చేతులతో రాయి విసిరి దాడి చేయడం, మీడియా వాహనం అద్దాలు పగులగొట్టడం, మీడియా మిత్రులను కాళ్లతో తన్నడం స్పష్టంగా వీడియోలో రికార్డయ్యిందన్నారు. దానిని కప్పి పుచ్చుకోవడానికి ఎమ్మెల్యే కారులో డబ్బుల సంచులు దొరికాయని తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు సుధాకర్‌రెడ్డి, చెన్నకేశవులు, మల్లేశ్, శ్రీను మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యేపై దాడి హేయమైన చర్య

అచ్చంపేట టౌన్, నవంబర్ 14: దళిత ఎమ్మెల్యే పై భౌతిక దాడి హేయమైన చర్య అని ఓయూ విద్యార్థి జేఏసీ నేత మారెడు ఈశ్వర్ అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలో టీచర్స్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో పరాభవం పొందుతామనే భయంతోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. విప్, ఎమ్మెల్యేపై జరిగిన దాడికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల్లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారంతో ముందుండి భారీ మెజార్టీతో విజయాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత అల్వాల్‌రెడ్డి రాజకీయ బ్రోకర్

వంగూరు, నవంబర్ 14: కాంగ్రెస్ నేత అల్వాల్‌రెడ్డి తన స్వార్థం కోసం ఎంతకైనా దిగజారే రాజకీయ బ్రోకర్ అని బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటేశ్వర్‌రావ్ ఆరోపించారు. మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో ఆయన గ్రామస్తులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నేత అల్వాల్‌రెడ్డి నాపై వ్యక్తి గత ఆరోపణలు చేయడం తగదన్నారు. మీలాగా రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టి అధికారులను,ప్రజా ప్రతినిధులను మోసం చేసి నాణ్యతలేని నిర్మాణాలు చేపట్టి కోట్లను అక్రమంగా సంపాదించుకోలేదన్నారు. మరోసారి ఇలాంటి చౌకబారు కూతలు కూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ నేతలు పర్వతాలు,రామస్వామి,బాబు,సైదులు పాల్గొన్నారు.



అన్నారంలో మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ రాములు

## బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

వంగూరు, నవంబర్14: మండలంలోని అన్నారంలో బీఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి తండ్రి శంకర్‌రెడ్డి(84)అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. దీంతో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు గ్రామానికి వచ్చి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబాన్ని ఓదార్చారు.

## శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు

శ్రీశైలం, నవంబర్ 14 : శ్రీశైల మహాక్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. కార్తీకమాసారంభం తొలిరోజు భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు మంగళవారం క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. యాత్రికుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఈవో పెద్దిరాజు తెలిపారు. వారాంతపు రోజుల్లో స్పర్శదర్శనాలు పూర్తిగా నిలిపివేస్తూ, అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తున్నామని, దీనికి భక్తులు కూడా ఆలయ సిబ్బందితో సహకరించాలని కోరారు. కార్తీక మాసాంతం ప్రతిరోజు సాయంత్రం ప్రధాన ధ్వజస్తంభంపై వెలిగించే ఆకాశదీప ప్రజ్వలన కార్యక్రమాన్ని సాయంత్రం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. నేటి నుంచి డిసెంబర్ 12 వరకు జరిగే మాసోత్సవాల్లో ఆలయ దర్శన వేళలతోపాటు శని, ఆది, సోమవారాలు, పౌర్ణమి, ఏకాదశి, ప్రభుత్వ సెలవులతో కలిపి 13 రోజులు రద్దీ ఉంటుందని భావిస్తూ దర్శన విధానాల్లో మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రానికి వచ్చే భక్తులు ముందుగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న టికెట్ల టైం స్లాట్స్ ప్రకారం మాత్రమే స్వామిఅమ్మవార్ల దర్శనం ఉంటుందని తెలిపారు. రుద్ర, చండీ హోమాలు రెండు విడతలు, నిత్యకళ్యాణాల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అల్పాహార భోజన ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్తీక దీపాలు వెలిగించుకునేందుకు గంగాధర మండపం వద్ద, ఆలయ ఉత్తర మాడ వీధిలో చేసిన ప్రత్యేక ఏర్పాట్లను భక్తులు వినియోగించుకోవాలని కోరారు. చతుస్సప్తాహ భజనలతోపాటు ప్రతి సోమవారం పౌర్ణమి రోజున పుష్కరిణి వద్ద పుణ్య నదీ హారతి లక్ష దీపార్చన వైభవంగా జరిపించనున్నట్లు చెప్పారు. ఆలయ పరిధిలోని కీలక ప్రాంతాల్లో పర్యటించిన ఈఓ అధికారులకు సిబ్బందికి సూచనలు చేశారు.



కార్తీక మాస ప్రారంభంగా ఆకాశ దీపాన్ని వెలిగిస్తున్న ఈవో పెద్దిరాజు

**పౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు**

పౌర్ణమి ఘడియలు ప్రారంభమైన రోజునే కృష్ణవేణి నదీమతల్లికి గంగా హారతి నిర్వహించిన అనంతరం గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణం కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు



పోల్కంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

వంగూరు, నవంబర్ 14: కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు ఓటర్లను కోరారు. అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాల్‌రాజ్‌కు మద్దతుగా మంగళవారం మండలంలోని వెంకటాపూర్, ఉల్లంపల్లి, పోల్కంపల్లిలో బీఆర్ఎస్ గ్రామ నేతలతో కలిసి వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లాలుయాదవ్, జెడ్పీ కోఆప్షన్ హామీద్, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్, నాయకులు ఎల్లాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అంజి, సలేశ్వరం, బక్కయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.